మన రాష్ట్రం మన పత్రిక
# నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

గురువారం THURSDAY 19.6.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 15 ‖ సంచిక (Issue): 14 ‖ వెల (Price) రూ.6.50

అష్టమి

గురువారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-52. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి ఉదయం 11-56 వరకు. నక్షత్రం: ఉత్తరాభాద్ర రాత్రి 11-16 వరకు. వర్జ్యం: ఉదయం 9-31 నుంచి ఉదయం 11-02 వరకు. రాహుకాలం: పగలు 1-55 నుంచి పగలు 3-34 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-06 నుంచి ఉదయం 10-58 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-21 నుంచి సాయంత్రం 4-13 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-41 నుంచి రాత్రి 8-13 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

## రూ.3 వేలు.. 200 ట్రిప్పులు!



వార్షిక ఫాస్టాగ్ పాస్ తెస్తున్న కేంద్రం
ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి
ప్రైవేటు వాహనాలకు మాత్రమే జారీ
వాణిజ్య వాహనాలకు వర్తించబోదు
కేంద్రమంత్రి గడ్కరీ

› 7

నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



పాలమూరు జిల్లా జైలు నుంచి జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ కోర్టుకు రైతులను బేడీలు వేసి తీసుకొస్తున్న పోలీసులు

# రాజోలి రైతుకు బేడీలు

## పాలమూరు జైలు నుంచి హ్యాండ్‌కఫ్స్‌తో అలంపూర్ కోర్టుకు తీసుకెళ్లిన పోలీసులు

- ఇద్దరిద్దరు రైతులకు కలిపి సంకెళ్లు
- బేడీలను చూసి బంధువుల కన్నీళ్లు
- జోగుళాంబ జిల్లా ఎస్పీ చెప్తేనే బేడీలు వేశామన్న పోలీసుల వీడియో వైరల్
- సర్కారు తీరుపై బీఆర్ఎస్ ఆగ్రహం
- బేడీల ఘటనపై ప్రభుత్వం సీరియస్
- ఆర్ఎస్సై, ఇద్దరు ఏఆర్ ఎస్సైలపై వేటు
- మహబూబ్‌నగర్ జైలు నుంచి విడుదలైన రైతులతో మాట్లాడిన శ్రీనివాస్‌గౌడ్

**నిన్నటికి నిన్న భూములు ఇచ్చేది లేదని తిరగబడ్డ లగచర్ల రైతుకు బేడీలు వేసిన కాంగ్రెస్ సర్కారు.. నేడు పచ్చని పొలాల నడుమ ప్రాణాలు తీసే ఫ్యాక్టరీ వద్దని ఎదురుతిరిగిన రాజోళి రైతులను జైలుకు పంపి.. ఆనక వారికి సంకెళ్లు వేసి కోర్టుకు తీసుకొచ్చింది. 12 మంది అన్నదాతలకు బేడీలు వేసి మహబూబ్‌నగర్ జిల్లా జైలు నుంచి ప్రత్యేక వాహనంలో జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ కోర్టుకు తీసుకురాగా వారిని చూసి బంధువులు కన్నీటిపర్యంతమవడం స్థానికులను కలచివేసింది. 'మా వాళ్లు దొంగలా? ఉగ్రవాదులా? ఏ నేరం చేసిండ్రని బేడీలు వేసిండ్రు' అంటూ కుటుంబీకుల్లో ఆగ్రహం వ్యక్తమైంది.**

మహబూబ్‌నగర్, జూన్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కాలుష్యం వెదజల్లే ఫ్యాక్టరీ తమకొద్దని పోరాడిన రైతులను జైలుకు పంపిన కాంగ్రెస్ సర్కారు ఇప్పుడు వారికి సంకెళ్లు వేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ కేసులో రిమాండ్‌లో ఉన్న 12 మంది రైతులకు మంగళవారమే బెయిల్ మంజూరైంది. అయితే, ఆర్డర్ కాపీ రాకపోవడంతో వారి విడుదల నిలిచిపోయింది. మరోవైపు, రిమాండ్ గడువు ముగియడంతో రై తులను బుధవారం › 2వ పేజీలో

### ఏపీతో సాగునీటి యుద్ధం.. తెలంగాణ కోసం రంగంలోకి కేసీఆర్

# బీఆర్ఎస్ పోరుబాట

కృష్ణా, గోదావరి ప్రాజెక్టులపై కాంగ్రెస్ నిర్లక్ష్యాన్ని ఎండగట్టేలా కార్యాచరణ

కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి పనుల్లో అలసత్వంపై నిలదీతకు సిద్ధం

త్వరలో కేసీఆర్ నేతృత్వంలో సదస్సు

శ్రేణులకు పార్టీ అధినేత దిశానిర్దేశం



**రాజకీయ దురుద్దేశంతో రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ సర్కారుపై ప్రజాక్షేత్రంలోనే తేల్చుకునేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. రైతుల ప్రయోజనాలే పరమావధిగా వారి కోసం పోరుబాట పట్టేందుకు సన్నాహాలు చేస్తున్నది. త్వరలోనే పార్టీ అధినేత కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశమై శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నట్టు తెలిసింది.**

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల పరిధిలో సాగునీరు అందించే ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ విషయంలో అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ పోరుబాట పట్టనున్నది. రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడం, నాడు ప్రారంభించిన ప్రాజెక్టు పనులను పూర్తిచేయకుండా ఉద్దేశపూర్వకంగా సాగదీయడం వంటి వాటిపై ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రభుత్వ తీరును ఎండగట్టే విధంగా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించింది. ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై నిర్లక్ష్యం వహించడం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను పట్టించుకోకుండా వదిలివేయడంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సిద్ధమవుతున్నది. భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు త్వరలోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నేతలు, మేధావులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్టు › 5వ పేజీలో

## దేవాదుల గోదావరి బేసిన్‌లోనే ఉన్నదా?

బనకచర్ల ఎక్కడున్నది?

ఏ బేసిన్ కిందకొస్తుంది?

నల్లమల.. తెలంగాణనా? రాయలసీమనా?



- ఇవీ బనకచర్లపై ఎంపీల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అడిగిన ప్రశ్నలు
- ప్రాజెక్టులపై అవగాహనారాహిత్యం తేటతెల్లం
- కనీస ప్రిపరేషన్ లేకుండానే కీలక సమావేశం
- రాష్ట్ర నదులు, ప్రాజెక్టులు, అడవులపై సీఎం అడిగిన ప్రశ్నలతో విస్తుపోయిన అధికారులు
- సోషల్ మీడియాలో విమర్శలు.. లైవ్ నిలిపివేత
- రేవంత్‌రెడ్డి నోట.. 'మా కాళేశ్వరం' మాట.! › 5
- మా కాళేశ్వరానికి అడ్డం పడ్తున్నరంటూ వ్యాఖ్య

### కేసీఆర్ వ్యాఖ్యలను రేవంత్ వక్రీకరించారు

- సంప్రదింపుల్లేకుండా కృష్ణా-గోదావరి అనుసంధానం చేయరాదు
- అపెక్స్ కమిటీ మీటింగ్ ఎజెండాలో సుస్పష్టం › 5
- ఒకటో అంశం మాత్రమే చెప్పి ఐదోది దాచేశారు
- బనకచర్లపై ముఖ్యమంత్రి అబద్ధాల వల్లెవేత: హరీశ్



### బీజేపీని పల్లెత్తు మాట అనని సీఎం రేవంత్



- అఖిలపక్ష భేటీని గాంధీభవన్ మీటింగ్‌లా మార్చారు
- బనకచర్లకు బీఆర్ఎస్ వ్యతిరేకం..అడ్డుకోవాల్సిందే
- ప్రాజెక్టుకు అండగా ఉన్న కేంద్రాన్ని నిలదీయాలి
- అఖిలపక్ష భేటీలో ఎంపీ వద్దిరాజు.. నిందలను నిరసిస్తూ వాకౌట్ › 5

# 'హ్యామ్' రోడ్లతో నష్టమే!



- రహదారుల పునరుద్ధరణపై దృష్టి పెట్టండి!
- రాష్ట్రంలో టోల్ వసూళ్లు సాధ్యం కావు
- 60% నిధులు టోల్ ట్యాక్స్ ద్వారా రాబట్టలేం
- 40% ప్రభుత్వ నిధులతో పనులు చేయొచ్చు
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పునఃపరిశీలించండి
- సీఎంకు బిల్డర్స్ అసోసియేషన్ బహిరంగ లేఖ

హైదరాబాద్, జూన్ 18(నమస్తే తెలంగాణ): రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వ ప్రతిపాదిత హైబ్రిడ్ యాన్యూటీ మోడ్ (హ్యామ్) ప్రయోజనకరం కాదని, దీనివల్ల వేలాది మంది ఉపాధి దెబ్బతింటుందని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ విభాగం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. 60% నిధులను టోల్‌ట్యాక్స్ ద్వారా రాబట్టడం సాధ్యంకాదని, ప్రభుత్వం ఖర్చు చేస్తామంటున్న 40% నిధులతోనే రోడ్లను నాణ్యంగా పునరుద్ధరించవచ్చని పేర్కొన్నది. హ్యామ్ విధానంపై పునఃపరిశీలన చేయాలని ముఖ్యమంత్రిని కోరుతూ.. అసోసియేషన్ మంగళవారం బహిరంగ లేఖను విడుదల చేసింది. 'మీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి దిశగా మీరు తీసుకుంటున్న పలు కీలక నిర్ణయాలను మేము హర్షిస్తాం. అయితే, ముఖ్యంగా మీరు ప్రవేశపెట్టిన హ్యామ్ మాడల్‌పై ఒకసారి పునఃపరిశీలన చేయవలసిందిగా మా వినమ్ర మనవి. మన రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా సుమారు 120కిపైగా బ్యాచ్‌మిక్స్ ప్లాంట్లు ఏర్పాటుచేసిన విషయం మీకు తెలుసని భావిస్తున్నాం. ప్రతి ప్లాంటులో ప్రత్యక్షంగా 50 నుంచి 100 మందికి, పరోక్షంగా 200 మందికిపైగా ఉపాధి లభిస్తున్నది. ఒక్కొక్క ప్లాంట్ ఏర్పాటుకు సుమారు రూ.8 కోట్ల నుంచి రూ.10 కోట్లు వెచ్చించిన నేపథ్యంలో ఈ వ్యవస్థలో పాల్గొంటున్న కాంట్రాక్టర్లు, కార్మికుల › 2వ పేజీలో



# ఫీజు బకాయిలపై ఉమ్మడి పోరు

ఏకతాటిపైకి కళాశాలల యాజమాన్యాలు

- రేవంత్‌రెడ్డి సర్కారు ఎదుట 4 డిమాండ్లు
- 8 వేల కోట్ల బకాయిల విడుదలకు పోరుబాట
- వారంలో సీఎం, మంత్రులను కలిసే యోచన
- స్పందన లేకుంటే తదుపరి కార్యాచరణ

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో విసిగి వేసారిపోయిన కాలేజీల యాజమాన్యాలు ఏకతాటిపైకి వచ్చాయి. ఇన్నాళ్లు వేర్వేరుగా పోరాడిన ఇంజనీరింగ్, ఫార్మసీ, బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, నర్సింగ్ కాలేజీల యాజమాన్యాలన్నీ కన్సార్షియంగా ఏర్పాటయ్యాయి. బుధవారం హైదరాబాద్‌లో సమావేశమై వేర్వేరుగా కాకుండా రూ. 8వేల కోట్ల బకాయిల విడుదలకు ఉమ్మడిగా పోరాడాలని నిర్ణయించాయి. ఈ మేరకు ఎనిమిది సంఘాలు కలిసి 'ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హైయ్యర్ ఇనిస్టిట్యూషన్స్' › 2వ పేజీలో




# వ్యక్తిగత గోప్యత నా హక్కు

- సుప్రీం తీర్పులకు కట్టుబడి ఉన్నా
- 2023లో వాడిన ఫోన్ ఇప్పుడు లేదు!
- 2024లోనే పాత ఫోన్‌ను మార్చిన
- ఫోన్ తప్ప ఇతర గ్యాడ్జెట్స్ వాడలేదు
- ఫార్ములా-ఈ కార్ రేస్ రికార్డులన్నీ రాష్ట్ర పురపాలక శాఖ వద్దే ఉన్నాయి
- ఏసీబీకి లేఖ ద్వారా కేటీఆర్ జవాబు
- లేఖ అందిందన్న విచారణాధికారి

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): చట్టాలను గౌరవించే వ్యక్తిగా తాను సుప్రీంకోర్టు తీర్పులకు లోబడి ఉన్నానని, వ్యక్తిగత గోప్యత తన ప్రాథమిక హక్కు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి స్పష్టంచేశారు. ఫార్ములా-ఈ రేసు కేసులో మొబైల్‌ఫోన్ స్వాధీనం చేయాలని ఏసీబీ ఇచ్చిన నోటీసుకు బుధవారం కేటీఆర్ లేఖ ద్వారా సమాధానం పంపారు. విచారణకు ఫోన్ అడగడమనేది రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక హక్కులకు, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు కూడా ఇదే చెప్పిందని తెలిపారు. ఫార్ములా-ఈ రేసు కేసులో ఏసీబీ పంపిన లేఖ మేరకు 16న ఏసీబీ కార్యాలయంలో స్వయంగా విచారణకు హాజరై అధికారులు అడిగిన అన్ని రకాల ప్రశ్నలకు సమాధానం ఇచ్చానని పేర్కొన్నారు. కేటీఆర్ లేఖ అందినట్టు దర్యాప్తు అధికారి ధ్రువీకరించారు. ఈ నెల 16న విచారణ పూర్తయిన తరువాత › 3వ పేజీలో

### సున్నితమైన సమతుల్యత అవసరం



సోదాలు చేయడం, పరికరాలను స్వాధీనం చేసుకోవడం వంటి విషయాల్లో దర్యాప్తు సంస్థలకు ఉండే అధికారాలు, వ్యక్తుల గోప్యత హక్కుల మధ్య సున్నితమైన సమతుల్యత అవసరం. వ్యక్తిగత పరికరాలను అనవసరంగా జప్తు చేయడం తగదు. సీబీఐ వంటి ప్రధాన దర్యాప్తు సంస్థలు జాతీయ భద్రత, దేశ వ్యతిరేక నేరాలకు సంబంధించిన కేసులపై మాత్రమే దృష్టి సారించాలి. అయితే, అసలు వదిలి కొసరు అన్నట్టు ఆయా దర్యాప్తు సంస్థలు ఇతర కేసులపై కూడా దృష్టి సారిస్తున్నాయి. ఇది వాటిపై అదనపు భారాన్ని పెంచుతున్నది.

- ఏప్రిల్ 1, 2024లో సీబీఐ రైజింగ్ డే సదస్సు సందర్భంగా మాజీ సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్



### నీకు ఇందిరమ్మ ఇల్లు రాదు పో..!

మా ఇండ్ల మీద పడి ఎందుకు ఏడుస్తున్నవ్?

- దివ్యాంగురాలిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే రుసరుస
- ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మాట తప్పిన పరకాల ఎమ్మెల్యే రేవూరి
- అవమానభారంతో దివ్యాంగురాలి కంటతడి › 10

### రాష్ట్రంలో ఆరు రోజులు వర్షాలు

కొనసాగుతున్న ఉపరితలద్రోణి: ఐఎండీ › 2




### ఆ పది మండలాలకు రైతు భరోసా రద్దు!

లక్ష ఎకరాలకు పైగా అందని పెట్టుబడి సాయం



కీసరలో పొలంలోనే రోజంతా నిలబడి నిరసన తెలుపుతున్న రైతులు

- కన్నీటి పర్యంతమవుతున్న రంగారెడ్డి జిల్లా రైతులు
- కీసరలో రోజంతా పొలాల్లోనే అన్నదాతల నిరసన
- సర్కారు నిర్ణయంపై భగ్గుమంటున్న రైతుసంఘాలు
- తహసీల్దార్‌కు మహేశ్వరం రైతుల వినతిపత్రం
- రైతులకు అన్యాయం చేస్తే ఏమొస్తదని మండిపాటు
- 19న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరిక
- పెట్టుబడి సాయాన్ని రద్దు చేయడం అన్యాయం
- సమస్య పరిష్కామయ్యేదాకా పోరాటం: సబిత

రాష్ట్రంలోని రైతులందరికీ ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతు భరోసా నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని సాక్షాత్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సెలవిచ్చారు. ఆయన ప్రకటించి నాలుగైదు రోజులు కూడా గడవకముందే రంగారెడ్డి జిల్లాలోని పది మండలాల రైతులకు రైతుభరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో పంట పెట్టుబడుల కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆయా మండలాల పరిధిలోని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ఠంచనుగా రైతుబంధు ఇచ్చి గత ముఖ్యమంత్రి కేసీఆర్ తమకు అండగా నిలిస్తే.. రేవంత్ సర్కారు వచ్చాక కక్ష సాధింపు రాజకీయాలతో తమను బలిచేస్తున్నదని మండిపడుతున్నారు. కేసీఆర్ తెచ్చిన పెట్టుబడి సాయాన్ని తమకు ఇవ్వాల్సిందేనని పోరుబాటకు సిద్ధమయ్యారు. కీసరలో బుధవారం రోజంతా పంట పొలాల్లో నిలబడి రైతులు నిరసన తెలిపారు. రైతు భరోసాను తమకూ ఇవ్వాలని కోరుతూ మహేశ్వరం తహసీల్దార్‌కు రైతులు వినతిపత్రం ఇచ్చారు. › 2

### లొంగే ప్రసక్తే లేదు



- అమెరికా జోక్యం చేసుకుంటే కోలుకోలేని నష్టం తప్పదు
- ఇజ్రాయెల్ పెద్ద తప్పు చేసింది
- దాడి చేసి తప్పించుకొని పారిపోయే శకం ముగిసింది › 6
- నేరానికి పాల్పడిన యూదు పాలకులను కఠినంగా శిక్షిస్తాం
- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

### యుద్ధభయంతో గుండెపోటు



ఇజ్రాయెల్‌లో జగిత్యాల వాసి మృతి › 6



### మావోయిస్టు నేత గణేశ్ ఎన్‌కౌంటర్

ఏవోబీ సభ్యురాలు అరుణ, ఏరియా కమిటీ సభ్యుడు అంజు కూడా మృతి

- గాజర్ల రవిపై రూ.కోటి నగదు రివార్డు › 10
- 2004లో సర్కారుతో చర్చల్లో పాల్గొన్న రవి
- అప్పటి ప్రతినిధుల్లో ఇప్పటికే నలుగురి మృతి
- రవి మృతితో చిన్నబోయిన వెలిశాల గ్రామం

### నేనేం చేయలేను.. బీఆర్ఎస్ వాళ్లను కలవండి!

- ఎనికెపల్లిపై చేతులెత్తేసిన ఎమ్మెల్యే కాలె యాదయ్య
- నేటి నుంచి ఆందోళనకు సిద్ధమవుతున్న రైతులు › 2




› 2



### కౌలురైతు ఆత్మహత్య

- దిగుబడులు రాక.. అప్పుల తీర్చలేక మనస్తాపం
- సిద్దిపేట జిల్లా కొండాపూర్‌లో విషాదం